జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 28, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



వివరాలు 2లో..



# మోగిన ఎన్నికల నగారా

- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ
- చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీల
- ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

చేవెళ్ల, జనవరి 27 (ప్రజా జ్యోతి):రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా మున్సిపాలిటీల వార్డు విభజన, జనాభా, పోలింగ్ కేంద్రాల వివరాలతో పాటు ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల అధికారులు వెల్లడించారు. చేవెళ్ల మున్సిపాలిటీచేవెళ్ల మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా జనాభా 25,371గా నమోదైంది. ఇక్కడ 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశం తెలిపారు. శంకర్పల్లి

వివరాల5లో..





## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ




హైదరాబాద్ జనవరి 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం 27-01-2026, మంగళవారం సాయంత్రం 3.00 గంటలకు, హైదరాబాద్, ఖైరతాబాద్ లోని దీ పరిపాలనా భవనంలో జరిగినది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ.అబ్దుల్ ఖాదర్ గారి అధ్యక్షతన శ్రీ.కె.అశోక్ రెడ్డి ఐ.ఏ.ఎస్, ఎం.డి, మయాంక్ మిట్టల్ ఐ.ఏ.ఎస్, ఈ.డి మరియు టి.జి.వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ. బి.శ్యామ్ గారి చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ కు కార్యాలయ భవనం కొరకు స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి

వివరాలు2లో..

## కేంద్రంపై మరో పోరాటానికి జేఏసీ ఏర్పాటు చేస్తాం

కంటోన్మెంట్ విలీన పోరాటం

- రిలే నిరహార దీక్షకు భారీ స్పందన

రిలే నిరహార దీక్షలు 8వ రోజు ముగింపు






## పేద ప్రజల అభ్యున్నతి కోసమే వీ బీ రామ్ జీ పథకం

-గ్రామీణ ఉపాధి కూలీలకు 15 రోజుల్లోనే కూలి డబ్బులు

-చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

6లో..

## కాంటోన్మెంట్ విలీనం, ఎన్నికల అంశాలపై స్పష్టత

- జాతీయ భద్రతపై రాజకీయం సరికాదు:ఎంపీ ఈటల రాజేందర్



వివరాల6లో..

# ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## –ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



**రాజేంద్రనగర్, జనవరి 27 (ప్రజా జ్యోతి)** నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కవిత పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని ఓ హోటల్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులు తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని ఏఐటియు సిఐటియు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. దేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు ఫిబ్రవరి 12న తుక్కుగూడలో కార్మిక సంఘాల జిల్లా సదస్సు లక్ష్మీ గార్డెన్లో జరుగుతుందని, ఈ సదస్సుకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రంగస్వామి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రుద్రకుమార్, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ జనవరి 27(ప్రజా జ్యోతి)** బీరప్ప నగర్ లోని నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో నరేంద్ర మోడీ మీద అభిమానంతో బిజెపి మీద ప్రేమతో బిజెపిలో నరసింహ ఆధ్వర్యంలో శేఖర్ యాదవ్ సమక్షంలో పార్టీలో జాయిన్ అయ్యారు వారికి శేఖర్ యాదవ్ భారతీయ జనతా పార్టీ కండువప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారు శేఖర్ భద్రయ్య రాజశేఖర్ రెడ్డి సంపత్ పంకజ్ ఈశ్వర్ పరమేశ్వర్ రాము పెంటయ్య సుమారు 20 మంది నాయకులు పార్టీలో చేరినారు . శేఖర్ యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపిని మరింత బలోపేతం చేసి రానున్న ఎలక్షన్ లో భారీ మెజార్టీ గెలిపించాలని పార్టీలో నిబద్ధతగా క్రమశిక్షణ తో పని చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ మీద అభిమానంతోటి చేరినటువంటి కార్యకర్తలను ఆహ్వానిస్తూ ఇక ముందు రోజుల్లో కూడా భారీ ఎత్తున చేరికలు ఉంటాయి అని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ సురేష్ రెడ్డి , ప్రమోద్ సంతోష్ గౌడ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
## - సాజిద్ అలీకి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జనవరి 27 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ లోని నర్సిరెడ్డి కాలనీకి చెందిన సాజిద్ అలీకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్,నాయకులు పాపయ్య యాదవ్, మస్తాన్ అలీ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన యువకులు



**మేడ్చల్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాజబొల్లారం తండాకు చెందిన యువకులు భారీ ఎత్తున బిజెపిలో చేరారు. రాజబొల్లారం తండాకు చెందిన నరేందర్ నాయక్ 40 మంది యువకులతో కలిసి బిజెపిలో చేరారు. నరేందర్ నాయక్ సహా యువకులకు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని కొత్తగా పార్టీలో చేరిన యువకులకు సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి సామ రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ



**హైదరాబాద్ జనవరి 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం 27-01-2026, మంగళవారం సాయంత్రం 3.00 గంటలకు, హైదరాబాద్, ఖైరతాబాద్ లోని దీ పరిపాలనా భవనంలో జరిగినది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ. అబ్దుల్ ఖాదర్ గారి అధ్యక్షతన శ్రీ.కె. అశోక్ రెడ్డి ఐ.ఏ.ఎస్, ఎం.డి, మయాంక్ మిట్టల్ ఐ.ఏ.ఎస్, ఈ.డి మరియు టి.జి.వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ. బి. శ్యామ్ గారి చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ కు కార్యాలయ భవనం కొరకు స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి పరిధిలో గృహ నిర్మాణ స్థలం కోరడం జరిగినది. రాష్ట్ర ఉద్యోగ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీం వెంటనే అమలు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో సెంట్రల్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్. సహదేవ్, కోటాజీ, షౌకత్, లక్ష్మణ్ గార్లు, హైదరాబాద్ జిల్లా టి.జి.వో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ జి. ఆశన్న, ట్రెజరర్ మడుగూరి వెంకటరమణ, మహిళా



అధ్యక్షురాలు ఎస్. ఎంజుల రెడ్డి , సంయుక్త కార్యదర్శులు డాక్టర్. క్రొత్త విద్యా సాగర్, మంచాల రవిందర్, పి. పెరయ, డాక్టర్. సునీత జోషి, ఎం.డి. గౌస్, పబ్లికేషన్ సెక్రెటరీ శ్రవణ్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరీ, గోపాలకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులు టి.వి సరస్వతి, డాక్టర్. సాయిబాబా, బి . జ్యోతి, సి. జి. ఎం. చంద్రజ్యోతి, సిటీ, వివిధ జిల్లాల ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ యొక్క ప్రాథమిక సభ్యులందరూ కార్యక్రమానికి పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలు సరికావు

### సిట్ విచారణ పేరుతో అణిచివేసే కుట్రలు
### మాజీ ఎంపీ సంతోష్ రావును కలిసిన శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్
### న్యాయం గెలుస్తుంది అని ధీమా
### కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్ష నేతలను వేధించే చర్యలు మానుకోవాలి
### శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం



**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ సర్కార్ తీరుపై శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలు సరికావు అని సూచించారు. సిట్ విచారణ పేరుతో వేధింపులకు దిగుతునా న్నరని మండిపడ్డారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని చూసి కాంగ్రెస్ నేతలకు భయం పట్టుకుంద న్నారు. అందుకే కుట్రలు పన్ని కేసులతో ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాలు చూపే దమ్ములేక డైలీ సీరియల్ లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు సిట్ విచారణకు హాజరయ్యేదుకు వెళ్తున్న మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావును కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ తీరును నిలదీశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని, అందుకే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి గెలవాలని చూస్తోంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆపలేరు అని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## గ్రామ అభివృద్ధి పథంలో పొన్న చైతన్య కృష్ణారెడ్డి

### - నాందర్ ఖాన్ పేట్ లో వీధిలైట్లు ప్రారంభించిన సర్పంచ్ చైతన్య కృష్ణారెడ్డి



**షాబాద్ జనవరి 27 (ప్రజాజ్యోతి** షాబాద్ మండల కేంద్రంలోని నాథర్ ఖాన్ పేట్ గ్రామంలో ప్రజల భద్రత, సౌకర్యం మరియు రాత్రి వేళల్లో మెరుగైన వెలుగుదీనికి ఉద్దేశించి ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్‌ను గ్రామ సర్పంచ్ శ్రీ పొన్న చైత్యన కృష్ణ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హై మాస్ట్ లైట్ ఏర్పాటు వల్ల గ్రామంలో రాత్రి సమయంలో భద్రత పెరగడంతో పాటు ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

## నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు నిజమైన పునాదులు

### - ఘనంగా కేసవ కోచింగ్ సెంటర్ 39వ వార్షికోత్సవం జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చెన్నగోని స్వామి ఫంక్షన్ హాల్?లో నిర్వహించిన కేసవ కోచింగ్ సెంటర్ 39వ వార్షికోత్సవ వేడుకల్లో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు నిజమైన పునాదులు అని అన్నారు విద్యార్థి జీవితంలో 10వ తరగతి అత్యంత కీలకమైన మలుపు అని, ఈ దశలో చేసే కష్టపడి చదువు, ఏకాగ్రత మరియు క్రమశిక్షణే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుతూ మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని, అలాగే తమను తీర్చిదిద్దుతున్న కోచింగ్ సెంటర్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రోత్సాహం కోసం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలను కోచింగ్ సెంటర్‌లో చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఆయన అందజేశారు. విద్య ద్వారానే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గత 39 సంవత్సరాలుగా నిరంతరంగా నాణ్యమైన విద్య అందిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేస్తున్న కేసవ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కేసవ రావు గారికి మరియు శ్రీమతి స్వప్న గారికి ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి సేవలు మరెన్నో తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, ఇతర అతిథులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ హాలా .. మల్టీపర్పస్ హాలా

### ఓట్ల కోసం మైనారిటీలను వంచించడం ఎమ్మెల్యేకు పరిపాటి
### శిలాఫలకాలకే పరిమితమైన ఖానామెట్ ఫంక్షన్ హాల్ పనులు
### నిధులు లేకుండానే శంకుస్థాపనలు.. ఏళ్ల తరబడి అంతులేని జాప్యం
### రెండు నెలల్లో పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే ఇంటి ముట్టడి
### హెచ్చరించిన బీఆర్ఎస్ నేత బొబ్బ నవతా రెడ్డి





**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** అది మైనారిటీ ఫంక్షన్ హాలా లేక మల్టీపర్పస్ ఫంక్షన్ హాలా ఎన్నికలప్పుడు ఒక మాట.. గెలిచాక మరో మాట మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మైనారిటీలను ఘోరంగా మోసం చేస్తున్నారు.. అని బీ.ఆర్.ఎస్ నాయకుడు రాయల కార్తిక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, శ్రీకాంత్ యాదవ్,ఎం. డిఅల్లావుద్దీన్ పటేల్ ,పొట్ట నరేందర్ యాదవ్,ఎం.డి సలీం తో కలిసి మాజీ కార్పొరేటర్ బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకురాలు బొబ్బ నవతా రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్‌లోని ఖానామెట లో ఫంక్షన్ హాల్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, మారుతున్న శిలాఫలకాల పేర్లపై ఆమె మండ పడ్డారు. ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణం ఓ ప్రహసనంగా మారింది. 2023 అక్టోబర్‌లో నిధులు మంజూరు కాకుండానే హడావుడిగా శిలాఫలకం వేశారు. అప్పట్లో అది 'ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్' అని ప్రచారం చేశారు. కానీ రెండేళ్లు గడుస్తున్నా పను లు ముందుకు సాగలేదు. విచిత్రంగా, 2025లో పాత శిలాఫలకాన్ని తొలగించి, దాని స్థానంలో 'జీహెచ్ఎంసీ నిధులతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్' అంటూ కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగిన నవతా రెడ్డి**

ఈ సందర్భంగా బొబ్బ నవతా రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు. ఓట్ల కోసమే నాటకాలు ఆడుతూ, 2018, 2023 ఎన్నికల సమయంలో ముస్లిం ఓట్ల కోసం మైనారిటీ ఫంక్షన్ హాల్ కట్టిస్తానని హామీ ఇచ్చి, తీరా ఓట్లు దండుకున్నాక వారిని నట్టేట ముం చారని విమర్శించారు. పేరు మార్చి మోసం చేశారు. మైనారిటీల కోసం కేటా యించాల్సిన స్థలంలో, ఇప్పుడు మల్టీపర్పస్ అంటూ బోర్డు తిప్పేయడం ముస్లింలను అవమానించడమేనని అన్నారు. గత ఏడేళ్లుగా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపిం చారు. పార్టీ మారి వంచన చేశారని,. బీఆర్ఎస్‌పార్టీ ద్వారా గెలిచి, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడం నైతిక దివాలాకోరుతనమని దుయ్యబట్టారు. త్వరలో రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే, మళ్లీ గుంతలు చూపించి ఓట్లు అడగడానికి ఎమ్మెల్యే కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ముస్లిం సోదరులారా.. ఎమ్మెల్యే మోసపూరిత మాటలు నమ్మకండి. రెండు నెలల్లోపు ఇక్కడ మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాలి. లేనిపక్షంలో ముస్లిం, హిందూ సోదరులందరినీ కలుపుకొని ఎమ్మెల్యే ఇంటి ముందు భారీ ధర్నా చేపడుతాం అని నవతా రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రభుత్వం విఫలమైతే, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే ఈ ప్రాంతంలో గెలిచి, ప్రజల మెప్పుతో ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# భూములు సేకరిస్తే సీఎం ఇంటిని ముట్టడిస్తాం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
### రక్షిత కౌలు రైతుల సాగు భూముల పరిశీలన
### ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంత భూ సేకరణ తగదు
### భూ సేకరణకు ప్రయత్నిస్తే రైతులకు అండగా ఉంటాం
### భూములు కాపాడుకునేలా పోరాటాలకు సిద్ధమవుతాం
### ఈనెల 30న తహసిల్దార్ ఆఫీస్ వద్ద రైతులతో ధర్నా



**యాచారం, జనవరి 27 (ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడిగా సాగు చేస్తున్న రక్షిత కౌలు రైతుల భూములు ఫ్యూచర్ సిటీ కోసం బలవంతంగా సేకరించే ప్రయత్నం చేస్తే సీఎం ఇంటిని ముట్టడిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సింగారం రెవెన్యూ పరిధిలో తాటిపర్తి, కుర్మిద్ద, నందివనపర్తి రక్షిత కౌలు దారుల సాగుకు యోగ్యంగా ఉన్న 1400 ఎకరాల భూములను జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య అధ్యక్షతన జాన్ వెస్లీ పరిశీలించారు. భూసేకరణకు యత్నిస్తే రైతులకు అండగా ఉండి భూమల్ని రక్షించుకుంటామని చెప్పారు. 1400 ఎకరాల్లో దాదాపు 800 మంది కుటుంబాలు టెనెంట్ సర్టిఫికెట్ 37 (ఏ) కలిగి ఉండి ఈ భూమిని సేద్యం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ చేయడం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టడమే అన్నారు. రైతులు ఏ పార్టీలో ఉన్న వారిని రైతులుగానే చూస్తామని పార్టీలుగా చూడమన్నారు. మూడు గ్రామాల సర్పంచులు రైతులకు అండగా ఉండేలా తీర్మానాలు చేస్తామని చెప్పడం అభినందనీయమన్నారు. జిల్లా కార్యదర్శి పి యాదయ్య మాట్లాడుతూ పరిశ్రమలు పేరుతో తర తరాలుగా సాగుచేస్తున్న భూములను బలవంత భూ సేకరణకై గత ప్రభుత్వం ఫార్మ పేరుతో రైతులను మోసం చేసిందన్నారు. నాడు ప్రతి పక్షంలో వున్నా కాంగ్రెస్ రైతులకు అండగా ఉంటామని అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ తీరును అనుసరిస్తుందన్నారు. రైతుల వద్ద నుంచి లక్షల్లో భూములను సేకరిస్తూ 100 కోట్లకు పైగా కార్పోరేట్ శక్తులకు భూములు దారాదత్తం చేస్తున్నారని ఇది వ్యాపారమేనని రైతుల సంక్షేమం కాదని విమర్శించారు. సర్పంచులు నీలం ఝాన్సీ, కృష్ణ, శ్రీ విద్యా శ్రీరాములు రైతులకు మద్దతుగా ఉంటూ గ్రామ పంచాయతీల ద్వారా తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. రైతుల ప్రతి పోరాటానికి అండగా ఉంటామన్నారు. మండల కార్య దర్శి అలంపల్లి నర్సింహా జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ రైతులంతా సంఘటితంగ ఉంటూ భూములు పట్టాలు చేసేంత వరకు ప్రభుత్వంతో పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. ఈ నెల 30న తహసిల్దార్ ఆఫీసు వద్ద భూ సేకరణకు వ్యతిరేకంగా రైతులతో మహాధర్నా జరగనుందని ధర్నాలో రైతులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి కె జగన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, భూ పట్టాల సాధన కమిటీ నాయకులు రాములు, ఉప సర్పంచ్ రవీందర్, నాయకులు జంగయ్య, చందు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహించవద్దు

### - ఎంపీడీవో రాధారాణి

**యాచారం, జనవరి 27 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విధి విధానాలకు లోబడే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సత్వరం చేపటా లని ఎంపీడీవో రాధారాణి చెప్పారు. మంగళవారం మేడిపల్లి నక్క ర్తలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలి ం చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య త ఇస్తుందని ఇళ్ళ నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం పనుల్లో వేగవంతం పెంచడంతోపాటు నాణ్యత ప్రమాణాల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి విడతల వారీగా ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగు తుందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తే మరికొందరికి ఇళ్ళు మంజూర య్యే అవకాశం ఉందన్నారు. అనంతరం గ్రామం లోని నర్సరీని పరిశీలించారు. రాను న్నది వేసవి కాలం అని వేసవిలో మొక్కలు ఎండిపోతాయని క్రమం తప్పకుండా మొక్కల్ని సంరక్షించాలని చెప్పారు. మొక్కల పెంపకానికి లక్ష్యం అధిగమి ంచేలా పాలిథిన్ కవర్లలో మట్టిని నింపే పని ని పూర్తి చేయాలన్నారు. పరిశీలనలో పంచా యతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**-మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మైలార్దేవుపల్లి డివిషన్‌లో పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జనవరి 27 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మి గూడా, వాంబే కాలనీలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న పలు బ్లాక్ మధ్యలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు, పార్టీ నాయకులు బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా రాజీవ్ గృహకల్ప బ్లాక్ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనుల గురించి కూడా అధికారులతో మాట్లాడి భూగర్భ డ్రైనేజ్ సమస్య పెద్దదిగా కాకముందే డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. ప్రజలను ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికీ తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ప్రసాద్, మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్, సచిన్ షిండే, పూజ, లలిత గౌడ్, కిరణ్, రాధమ్మ, రాజీవ్ గృహకల్ప యూత్ అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సదస్సు

**- పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**- శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని కెకె గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విస్తృత స్ధాయి సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 17,200 మంది రేషన్ డీలర్లు పనిచేస్తున్నారు. రేషన్ డీలర్లు ప్రతి కుటుంబానికి సుపరిచితులని, దేశ జనాభాలో దాదాపు 85 శాతం కుటుంబాలతో రేషన్ డీలర్లకు నేరుగా సంబంధం ఉంటుంది. అయినప్పటికీ రేషన్ డీలర్ల పట్ల ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం చూపడం లేదు. రేషన్ డీలర్లు చేసిన తొమ్మిది డిమాండ్లలో అన్నింటినీ ఒకేసారి నెరవేర్చడం సాధ్యం కాకపోయినా, కనీసం ఐదు నుంచి ఆరు డిమాండ్లను తప్పకుండా అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి చొరవ తీసుకుంటానని హామీ ఇస్తున్నాను. ప్రస్తుతం ప్రతి కుటుంబంలో ఒక్క వ్యక్తికి ఐదు కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కిలో మాత్రమే ఇస్తోంది. డీలర్లకు కమిషన్లు పెంచాలని, నెలసరి విధానంలో జీతాలు చెల్లించే వ్యవస్థను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయి కోటి రాజు, జనరల్ సెక్రటరీ ఆవుల సంజీవ రెడ్డి, కోశాధికారి పారేపల్లి నాగరాజు, నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర నాయకులు నందయ్య, అమూర ఇంద్రసేన రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోకొండ వైకుంఠం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పుస్తె శ్రీకాంత్, మురళీ మోహన్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సామ రంగారెడ్డి, హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# చైనీస్ మాంజా వాడకం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రత్యేకంగా అవగాహన

**- చైనా మంజను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, కూకట్ పల్లి సీఐ వెంకటసుబ్బారావు**



**కూకట్ పల్లి, జనవరి 27 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి నగర్, బాగ్ అమీర్ ప్రాంతంలో ప్రజా అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ వెంకట సుబ్బారావు, ఎస్ ఐలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖీ చర్చించి ప్రజా భద్రత, నేర నివారణ, ట్రాఫిక్ నియమాలు పాటించడం, అలాగే పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. అదేవిధంగా చైనీస్ మాంజా వాడకం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఇది చట్ట విరుద్ధమని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు, జంతువులకు ప్రాణాపాయం కలిగిస్తుందని వివరించారు. చైనీస్ మాంజా వాడకం, విక్రయం లేదా నిల్వ చేయరాదని స్పష్టంగా సూచించి, ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజలందరితో చైనీస్ మాంజా వాడబోమని, విక్రయించబోమని మరియు ఇతరులను కూడా వాడనివ్వబోమని ప్రమాణం చేయించారు. ఈ సమావేశంలో ప్రజలు చురుకుగా పాల్గొని, పోలీస్ శాఖ తీసుకున్న ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న పన్యాల జైపాల్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ ఆత్మగౌరవానికి, గిరిజనుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క--సారక్క అమ్మ వార్ల మహా జాతరను గడ్డిఅన్నారం ఏఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి మిత్రులతో కలిసి ఘనంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క--సారక్క గద్దెల ప్రధాన అర్చకులు అరుణ్ ఆధ్వర్యంలో విశేష దర్శనం చేసుకోవడం జరిగింది.. సమ్మక్క--సారక్క అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ వేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



# క్రీడలు శారీరక మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

**- యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి**

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, జనవరి 27 (ప్రజా జ్యోతి) :** క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందింప చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధి ఇందిరాగాంధీ పురంలో కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటి యువత క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుక్కల రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, వరహాల స్వామి, నవాబ్, వినయ్, హమీద్, నర్సింగ్, అహ్మద్ ఖాన్, కిట్టు పాల్గొన్నారు.


# భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పడాలి



**మహేశ్వరం, జనవరి 26 (ప్రజా జ్యోతి)** జల్పల్లి డివిజన్ శ్రీరామ కాలనీలో కోటి విద్యాలయంలో డైరెక్టర్ సచిన్ సోని ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో జాతీయ జెండాను ఎగురవేయించారు. ఈ సందర్భంగా దామోదర్ సచిన్ మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పడాలన్నారు. చట్టాల పై విద్యార్థుల అవగాహన కల్పించారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బుడమాల కుమార్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీలో చేరికలు

**- మున్సిపల్ ఎన్నికల్లో 10, 17 వ వార్డు నుంచి సిపిఐ పోటీ**



**చేవెళ్ల జనవరి 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో బడుగు--బలహీన వర్గాల కోసం సిపిఐ సాగిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సాత్రా వెంకటేశ్, పర్వేద సత్యం, కుక్కుడాల వెంకటేశ్ తదితరులు సిపిఐ పార్టీలో చేరారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ కె. రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభు లింగం, వడ్ల సత్యనారాయణ కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, ఇండ్ల స్థలాల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. చేవెళ్ల మున్సిపల లో 17 వ వార్డులో వెంకటేష్ 10 వ వార్డు నుంచి మైనార్టీ నాయకుడు ఎండి. మక్బూల్ సిపిఐ తరఫున పోటీలో ఉన్నారని, మిగతా వార్డుల్లోనూ సిపిఐ అభ్యర్థులను బరిలో నిలబెడుతున్నట్లు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కంకి--కొడవలి గుర్తుపై ఓటు వేసి సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, ఎన్ఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఒగ్గు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాల చౌరస్తాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గోనెమోని కుమార్**



**మహేశ్వరం, జనవరి 27,(ప్రజా జ్యోతి)** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల చౌరస్తా లో గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా గోనెమోని కుమార్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలు నుండి ప్రతి సంవత్సరం 26 జనవరి ఆగస్టు 15 అక్టోబర్ 2 గాంధీ జయంతి కార్యక్రమాలు అన్ని ప్రతి సంవత్సరం రావిర్యాల గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. వారికి దేశభక్తి మీద ఎంతో ప్రేమ గౌరవం ఉన్నదని ఎంతోమంది త్యాగ ఫలాలే మనకు ఈ స్వాతంత్రం వచ్చిందని వారు అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15, రావిరాల గ్రామం గాంధీ బొమ్మ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుందని కుమార్ తెలిపారు. దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు తాడ్ బంద్ ఆంజనేయ స్వామి ఆలయం హుండీ లెక్కింపు

**తాడ్ బంద్ ఆంజనేయ స్వామి ఆలయం**



**బోయినపల్లి, జనవరి 27. (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ తాడ్ బంద్ ఆంజనేయ స్వామి ఆలయంలో నేడు హుండీ ఆదాయం లెక్కించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్ మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 10 గంట లకు సీసీ కెమెరాలు, పోలీసుల నిఘాలో దేవాలయశాఖ అధికారులు, సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు విరాళాలు అందించాలంటే దేవాలయంలోని కార్యాలయంలో సంప్రదించి విరా ళాలు అందజేసి కచ్చితంగా రశీదును పొందాలని ఆలయ ఈఓ తెలిపారు.

# మహాశివరాత్రికి అట్టహాసంగా ఏర్పాట్లు

**- శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయ ఏర్పాట్లు పరిశీలన**
**- అభివృద్ధి పనులకు నిధులకు కొరత లేకుండా చూస్తాం**
**- భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**
**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**





**మహేశ్వరం, జనవరి 27, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం పట్టణంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సందర్శించారు. త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వం తరపున పరిశీలించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలె కుమార్ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం సహా ఇతర నిర్మాణాలు చకచకా జరుగుతున్నాయని కె ఎల్ ఆర్ కొనియాడారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్ డి ఎఫ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి నిధులను కిచ్చెన్నగారి సహకరంతో వచ్చాయని ఆలయ ఛైర్మన్ ఆలె కుమార్ తెలిపారు. మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు చేయాలని లక్ష్మారెడ్డి పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉండే అయ్యప్ప భక్తులకు కొత్త సన్నదానం కట్టుకునేందుకు సహకరిస్తానని కె ఎల్ ఆర్ హామీ ఇచ్చారు. శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంతో పాటు అక్కన్న- మాదన్న ప్రాంగణాలను తిర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ**
**- చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి**




**చేవెళ్ల, జనవరి 27 (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా మున్సిపాలిటీల వార్డు విభజన, జనాభా, పోలింగ్ కేంద్రాల వివరాలతో పాటు ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల అధికారులు వెల్లడించారు. చేవెళ్ల మున్సిపాలిటీచేవెళ్ల మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా జనాభా 25,371గా నమోదైంది. ఇక్కడ 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశం తెలిపారు. శంకర్పల్లి మున్సిపాలిటీశంకర్పల్లి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా జనాభా 21,401గా ఉంది. ఈ మున్సిపాలిటీ పరిధిలో 31 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని శంకర్పల్లి మున్సిపాలిటీ కమిషనర్? యోగేష్ వెల్లడించారు. మొయినాబాద్ మున్సిపాలిటీమొయినాబాద్ మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా జనాభా 32,871గా నమోదైంది. ఇక్కడ 52 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని మున్సిపాలిటీ కమిషనర్? మహమ్మద్ జాకీర్ అహ్మద్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27 నుంచి 30 వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి అదే రోజు అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. తిరస్కరించబడిన నామినేషన్లపై ఫిబ్రవరి 1న జిల్లా ఎన్నికల అధికారిని ఆశ్రయించి అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. దాఖలైన అప్పీల్స్?ను ఫిబ్రవరి 2 న సాయంత్రం 5:00 గంటలలోపు పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా, అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటల అనంతరం పోటీ చేయనున్న అభ్యర్థుల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది. మూడు మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# కేంద్రంపై మరో పోరాటానికి జేఏసీ ఏర్పాటు చేస్తాం

**కంటోన్మెంట్ విలీన పోరాటం**
**- రిలే నిరహార దీక్షకు భారీ స్పందన**
**రిలే నిరహార దీక్షలు 8వ రోజు ముగింపు**

**బోయిన్ పల్లి, జనవరి 27 (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఏ పోరాటమైనా ఒక్కరోజులో ఫలితాన్ని ఇవ్వదని, దేశ స్వాతంత్ర్య ఉద్యమం అయినా, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటమైనా ఎన్నో ఏళ్ల పాటు కొనసాగినవేనని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. అదే స్ఫూర్తితో కంటోన్మెంట్ బోర్డు విలీన సాధన దిశగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు .కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహార దీక్షలు మంగళవారం 8వ రోజున ముగిశాయి. ఈ చివరి





రోజు దీక్షకు తెలంగాణ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి, భూపతి రెడ్డి, పృధ్వీ చౌదరి, బీఎస్పీ నాయకులు రాజేందర్ తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో (జీహెచ్ఎంసీ) విలీనం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, జేఏసీ ఏర్పాటు చేసి కేంద్రం మెడలు వంచి విలీనాన్ని సాధించుకునే విధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే డిమాండ్‌తో జరుగుతున్న ఈ పోరాటానికి ప్రజల నుంచి రిలే నిరహార దీక్షల రూపంలో భారీ స్పందన రావడం మొదటి విజయంగా అభివర్ణించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఎన్నికలు లేకుండా నామినేటెడ్ వ్యవస్థతో కంటోన్మెంట్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించేస్తోందని విమర్శించారు. ఈ అంశంపై ఎంపీ ఈటల రాజేందర్ కూడా చివరకు ఒప్పుకోక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ తీసుకునే ప్రతి నిర్ణయానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకటించారు.

# కాంటోన్మెంట్ విలీనం, ఎన్నికల అంశాలపై స్పష్టత

## జాతీయ భద్రతపై రాజకీయం సరికాదు: ఎంపీ ఈటల రాజేందర్





**బోయిన్ పల్లి, జనవరి 27. (ప్రజా జ్యోతి):** కాంటోన్మెంట్ విలీనం, కాంటోన్మెంట్ బోర్డు ఎన్నికల అంశాలపై ఎలాంటి సందేహాలకు తావులేకుండా గౌరవనీయులు ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టమైన, ఖచ్చితమైన వివరణ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న 57 కాంటోన్మెంట్ బోర్డుల విలీన నిర్ణయం గానీ, కాంటోన్మెంట్ బోర్డు ఎన్నికల నిర్వహణ గానీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలేనని, ఇందులో ఎంపీలకు ఎలాంటి అధికారాలు లేవని ఆయన తేల్చి చెప్పారు. కాంటోన్మెంట్ ప్రాంతాలు దేశ జాతీయ భద్రత అవసరాల కోసమే ఏర్పాటు చేయబడ్డాయని ఆయన గట్టిగా స్పష్టం చేశారు. ముఖ్యంగా సికింద్రాబాద్ కాంటోన్మెంట్ దేశంలోనే అతిపెద్ద కాంటోన్మెంట్ అని, ఇక్కడ ఆయుధ గోదాములు, అత్యంత కీలకమైన రక్షణ స్థావరాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి సున్నితమైన ప్రాంతాల్లో జాతీయ భద్రతను పక్కన పెట్టి రాజకీయ లాభాల కోసం నిర్ణయాలు తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకారయోగ్యం కాదని హెచ్చరించారు. ఇటీవల భారత్--పాకిస్తాన్ మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఇలాంటి సందర్భాల్లో దేశాన్ని రక్షించేందుకు ముందుకు వచ్చేది రాజకీయ నాయకులు కాదని, భారత సైన్యం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడేది సైనికులేనని, అందుకే రక్షణ వ్యవస్థలు లేదా కాంటోన్మెంట్ వంటి భద్రతా ప్రాంతాలపై రాజకీయాలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానించారు. కాంటోన్మెంట్ పరిధిలో నివసిస్తున్న అధిక శాతం పౌరులు విలీనానికి వ్యతిరేకంగా ఉన్నారన్న వాస్తవాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రజాస్వామ్య విలువలు కాపాడాలనే ఉద్దేశంతో కాంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అధికారికంగా డిమాండ్ చేసినట్టు తెలిపారు. విలీనం సాధ్యం కాదని స్పష్టంగా తెలిసినా ధర్నాలు, దీక్షలు చేయడం కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. జాతీయ భద్రతతో ముడిపడిన అంశాలపై ఈ తరహా రాజకీయాలు దేశ ప్రయోజనాలకు హానికరమని అన్నారు. అదేవిధంగా, మాజీ కాంటోన్మెంట్ సీఈవో అజిత్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో గాణగా ఉన్నారని గుర్తు చేస్తూ, విలీనం సాధ్యసాధ్యాలపై వాస్తవాలు తెలుసుకోవాలంటే ఆయనతో మాట్లాడటం మంచిదని సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన సర్వీస్ చార్జీలు తప్పకుండా విడుదలయ్యేలా తాను చివరి వరకు పోరాడతానని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసమే వీ బీ రామ్ జీ పథకం

### -గ్రామీణ ఉపాధి కూలీలకు 15 రోజుల్లోనే కూలి డబ్బులు
### -చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**తాండూరు జనవరి 27 ప్రజా జ్యోతి:-** కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సవరిస్తూ తీసుకువచ్చిన వీబీ-జి రామ్ జి పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు మండలం గౌతాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాండూర్ మండలంలోని వీరుశెట్టిపల్లి, గౌతపూర్ చెంగోలు గ్రామాలను పర్యటించానని చెప్పారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని బిజెపి సర్కార్ పేదల పక్షాన అనేక సంక్షేమ పథకాలు ను ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు భవనాలు వంటి అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసిందన్నారు. రానున్న పురపాలక సంఘం ఎన్నికలలో బిజెపి పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని చెప్పారు. గతంలో కంటే ఈసారి జరిగే ఎన్నికలలో బిజెపి అధిక స్థానాల్లో గెలుపొంది మా సత్తా చూపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాలేశ్వర గుప్త,యు రమేష్ కుమార్, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, పి రాములు, పలువురు కార్యకర్తలు స్థానిక ప్రజలు ఉన్నారు.

# విబిజి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

### కేంద్ర బిజెపి ప్రభుత్వానికి మోమిన్‌పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ తీవ్ర హెచ్చరిక



**మోమిన్ పేట్ జనవరి 27 (ప్రజా జ్యోతి )** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం దేశంలోని గ్రామీణ పేదల జీవనాధారం అని, ఆ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాల్సిందేనని మోమిన్‌పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రామ్ జి చట్టం గ్రామీణ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "పని కోరితే పని ఇవ్వాల్సిన హక్కు ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం ప్రజలపై అన్యాయం. ఈ కొత్త చట్టం ద్వారా పేదల ఉపాధి హామీని హరించాలనే ప్రయత్నం జరుగుతోంది" అని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని తగ్గించి, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించిన మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ను రద్దు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు తెరలేపిందని చిట్టెంపల్లి సుభాష్ అన్నారు. వెంటనే విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి, ఉపాధిహామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాలని, లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తీవ్ర ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఉపాధిహామీ పథకం పేదల హక్కు, వారి భరోసా అని, ఆ హక్కును కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలు సుఖ శాంతులతో ఉండాలి

### -బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్




**బోయిన్ పల్లి, జనవరి 27 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రజలు సుఖ శాంతులతో, సిరిసంపదలతో జీవించాలని సత్యదేవుణ్ణి ప్రార్థించినట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రజలందరికీ అష్ట ఐశ్వర్యాలు కలగాల ని, ప్రతి కుటుంబంలో శుభం, మంగళం విరాజిల్లాలని సత్యదేవుణ్ణి కోరుకున్నట్లు చెప్పారు. ప్రజల జీవితం సుఖమయంగా, ప్రశాంతంగా సాగాలన్నదే తన ఆకాంక్షగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్ సతీమణి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి తో పాటు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి లాస్ట్ బస్ స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

### - అర్ధరాత్రి అరుపులు--కేకలు... పోలీసుల విచారణ ప్రారంభం



**బోయిన్ పల్లి, జనవరి 27. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి లాస్ట్ బస్ స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శనివారం అర్ధరాత్రి కలకలం రేపింది. రాత్రి సుమారు 12 గంటల సమయంలో ఓ వ్యక్తి అరుపులు, కేకలతో అల్లాడుతూ కనిపించాడని చుట్టుపక్కల స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోయిన్‌పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. మృతుడు ఎవరనేది ఇప్పటి వరకు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతికి గల కారణాలు, ఇతర వివరాలపై దర్యాప్తు చేస్తున్నట్లు బోయిన్‌పల్లి పోలీసులు వెల్లడించారు.

# జిల్లాలో 7 కేంద్రాల ద్వారా కందుల కొనుగోలు ప్రారంభం

### - క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ. 8 వేలు
### - జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ తహిమీనా

**వికారాబాద్ ప్రతినిధి,జనవరి 27( ప్రజా జ్యోతి):** జిల్లాలో రైతుల సౌకర్యార్థం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ తహిమీనా తెలిపారు. నాఫెడ్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలో మొత్తం ఏడు కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. కొడంగల్, మర్పల్లి, తాండూర్, పరిగి, వికారాబాద్, ధారూర్, పూడూరు మండలాల్లోని పీఏపీఎస్, డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా కందుల కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే కందులకు క్వింటాలుకు రూ. 8,000 కనీస మద్దతు ధర చెల్లిస్తామని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారుల ద్వారా మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె సూచించారు.

# కంటి వైద్య శిబిరం పేదలకు వరం

**- కోటపల్లి మండల వైద్యాధికారి మేఘన**





**కోటపల్లి, జనవరి 27(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం రోజున శంకర్ ఐ క్లినిక్ వారు నిర్వహించిన ఉచిత కంటి చికిత్సా శిబిరంలో 92 మంది ఔట్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించబడ్డాయి. వారి లో 41 మంది ఆపరేషన్ కు అర్హులుగా గుర్తించబడ్డారు. వీరిలో 35 మంది ఈ రోజే హైదరాబాద్ కు ఆపరేషన్ కోసం తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా ఎంపిడిఓ ,డాక్టర్ మేఘన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో అమోఘమైనది పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేసుకోలేని వారికి ఇలాంటి శిబిరాల ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుంది కాబట్టి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలి ఈ క్యాంప్ నిర్వహించిన వారికి సైతం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్ర ఆసుపత్రి వారితో పాటు, పీహెచ్ సీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లిలో టార్చ్ ర్యాలీ.

**ఆటలు దేహదారుఢ్యాని పెంపొందిస్తాయి.**

**- ఎంఈవో చంద్రప్ప**



**కోటపల్లి, జనవరి 27(ప్రజా జ్యోతి ):** సీఎం కప్ 2వ ఎడిషన్ టార్చ్ ర్యాలీ 24వ తేదీన ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించబడింది 27వ తేదీన కోటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ లెవల్లో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది . జనవరి 31వ తేదీన సీఎం కప్ లో భాగంగా మండల స్థాయి టోర్నమెంట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది కావున ఆటగాళ్లు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు.

# విద్యార్థులకు కుర్చీలు అందజేత




**దోమ జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దోమ మండల బిజెపి నాయకులు బ్రాహ్మణపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ ఏ.సంతోష్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కుర్చీలు మరియు స్వీట్లు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ చందర్ మాజీ ఉప సర్పంచ్ రవి మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత


**దోమ జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దోమ మండల ఎంఈవో వెంకట్ అన్నారు. దోమ మండలంలోని కొండాయపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కొండాయపల్లి వాస్తవ్యులు తెలంగాణ స్టేట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ కె. గోపాల్ రెడ్డి 20 వేల రూపాయలతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు ఇప్పించారు. ఈసందర్భంగా పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు పరిపూర్ణ అధ్యక్షతన జరిగిన స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ కార్యక్రమంలో దోమ మండల ఎంఈవో వెంకట్, గ్రామ సర్పంచ్ ఆనంద వెంకయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డ్రెస్సులు ఇప్పించిన గోపాల్ రెడ్డి ని అభినందిస్తూ వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడెంపల్లి ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శివ ప్రసాద్, గ్రామ ఉప సర్పంచ్ శీరీష ప్రవీణ్,పంచాయతీ




కార్యదర్శి ప్రభాకర్,ఉపాధ్యాయులు నాగరాజు,శ్రీకాంత్, ఏఏపీసి ఛైర్మన్ అంజమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలుగడ్డ రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

**- మోమిన్ పేట మర్పల్లి మండలాల రైతుల డిమాండ్**



**మోమిన్ పేట జనవరి 27 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న ఆలుగడ్డ దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేయాలని, జిల్లాల వారీగా కూరగాయ పంటలకు కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలని, అలాగే ఆలుగడ్డతో పాటు ఇతర కూరగాయ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్?కు వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోని మర్పల్లి, మోమిన్ పేట్, నవపేట్, బంటారం, వికారాబాద్ మండలాల్లో సుమారు 1500 మంది రైతులు 2500 ఎకరాల్లో ఆలుగడ్డ సాగు చేస్తున్నారని రైతులు తెలిపారు. ఈ ప్రాంతాల నుంచి దాదాపు ఒక లక్ష క్వింటాళ్ల దిగుబడి వస్తున్నప్పటికీ, సరైన ధర లభించక రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా నుంచి హైదరాబాద్?లోని బోయిన్?పల్లి, మూసాపేట్, గుడిమల్కాపూర్ వంటి మార్కెట్లకు తీసుకెళ్లిన ఆలుగడ్డకు ప్రస్తుతం కిలో రూ. 8 నుంచి రూ. 12 మాత్రమే ధర లభిస్తుండగా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ఆలుగడ్డకు మాత్రం రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు ఉండటం వల్ల పంటను నిల్వచేసి అనుకూల సమయంలో విక్రయించగలగుతున్నారని, కానీ తెలంగాణలో ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో అలాంటి సదుపాయాలు లేకపోవడంతో రైతులు మొలకెత్తే ప్రమాదంతో తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలో లేదా కనీసం జిల్లాలో పండిన ఆలుగడ్డ మొత్తం విక్రయమయ్యే వరకు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులను నిలిపి వేయాలని, అలాగే కూరగాయ పంటల నిల్వకు జిల్లాల వారీగా కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేరళ రాష్ట్రం తరహాలో తెలంగాణలో కూడా కూరగాయ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించి, మార్కెట్ ధర తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసే విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల ద్వారా జిల్లా రైతాంగాన్ని ఆదుకుని, వ్యవసాయ రంగానికి స్థిరత్వం కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**-గోపాల్ పూర్ లో డ్వాక్రా భవనం నిర్మాణానికి భూమి పూజ**

**-అన్ని సంక్షేమ పథకాలు మహిళలకె**



**పెద్దేముల్ జనవరి 27 ప్రజా జ్యోతి:-** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాన్ని దశలవారీగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ చేరేలా కృషి చేస్తానని చెప్పారు. రూ 10 లక్షల రూపాయల యం జీ ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నూతన డాక్రా భవనాన్ని నిర్మించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం గ్రామ అధ్యక్షురాలు లక్ష్మీ, వార్డు సభ్యుడు రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు యువకులు ప్రజలు ఉన్నారు.